# పురపాలక మరియు

# పట్టణాభివృద్ధి శాఖ

# శ్వేత పత్రం

**డిసెంబర్, 2018**

# విషయసూచిక


| క్ర.సంఖ్య | విషయం | పేజి నెం. |
|---|---|---|
| 1 | పరిచయం | 6 |
| 1.1 | పట్టణాభివృద్ధి నేపథ్యం | 7 |
| 1.2 | పట్టణాభివృద్ధి శాఖ చట్టబద్ధమైన విధులు మరియు బాధ్యతలు | 7 |
| 1.3 | రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ నేపథ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్ళు మరియు సమస్యలు | 8 |
| 1.4 | సమస్యలు మరియు సవాళ్ళను అధిగమించడానికి ప్రవేశపెట్టిన విధానాలు మరియు వ్యూహాలు | 8 |
| 2 | గత నాలుగేళ్ళలో (2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు) కనబరచిన అభివృద్ధి | 9 |
| 2.1 | మౌలిక సదుపాయాల అభివృద్ధి | 9 |
| 2.1.1 | నీటి సరఫరా | 12 |
| 2.1.2 | మురుగునీరు మరియు మల వ్యర్థాల నిర్వహణ | 13 |
| 2.1.3 | వరదనీటి కాల్వలు | 14 |
| 2.1.4 | రోడ్లు | 15 |
| 2.1.5 | పారిశుధ్యం | 15 |
| 2.1.6 | ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ | 16 |
| 2.1.7 | పట్టణ హరితీకరణ | 16 |
| 2.1.8 | పట్టణ గృహనిర్మాణం | 16 |
| 2.1.9 | ఎల్.ఇ.డి వీధి దీపాలు | 18 |
| 2.1.10 | మెట్రో రైలు (ఎఎంఆర్‌సి) | 18 |
| 2.1.11 | ఎపియుఐఎఎంఎల్ | 22 |
| 2.2 | ఈ - గవర్నెన్స్ ప్రగతి | 24 |
| 2.2.1 | ఇఆర్‌పి | 24 |
| 2.2.2 | పురసేవ మొబైల్ యాప్ | 25 |
| 2.2.3 | వర్క్‌మేనేజ్‌మెంట్ సిస్టమ్ | 26 |
| 2.2.4 | ఆన్‌లైన్‌లో భవన నిర్మాణం మరియు లే - అవుట్లకు అనుమతులు | 26 |

| | | |
|---|---|---|
| 2.2.5 | అపరాధ రుసుం ద్వారా భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకం | 26 |
| 2.2.6 | జిఐఎస్ ఆధారిత మ్యాప్‌లు తయారు చేయుట | 26 |
| 2.2.7 | గృహాలకు డిజిటల్ డోర్ నెంబర్లు | 26 |
| 2.2.8 | జియో–పోర్టల్ & ఎస్‌డిఎస్ఎస్ | 27 |
| 2.2.9 | డ్రోన్ల ఆధారిత పర్యవేక్షణ మరియు నివేదికలు తయారీ | 28 |
| 2.3 | పట్టణ ఘనవ్యర్థపదార్థాల నిర్వహణ | 28 |
| 2.3.1 | జి. ఓ. 279 – మున్సిపల్ ఘన వ్యర్థ పదార్థముల నిర్వహణ విధానము | 28 |
| 2.3.2 | ఆర్.టి.ఎం.ఎస్ (రియల్ టైమ్ మోనిటరింగ్ సిస్టమ్) | 29 |
| 2.4 | కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ | 29 |
| 2.5 | సిబి, ఐబి, మరియు ఐఇబిసి కార్యకలాపాలకు రాష్ట్రస్థాయి వ్యూహం | 29 |
| 2.6 | మున్సిపల్ విద్య | 30 |
| 2.6.1 | ఫౌండేషన్ కోర్సులు | 30 |
| 2.6.2 | ప్రీస్కూల్స్ (అంగన్‌వాడీ) | 31 |
| 2.7 | అన్నా క్యాంటీన్లు | 31 |
| 2.8 | మెప్మా కార్యక్రమాలు | 32 |
| 2.8.1 | మెప్మా – గడచిన నాలుగు సంవత్సరాలలో సాధించిన ప్రగతి | 33 |
| 2.9 | పట్టణ ప్రగతిపథం | 35 |
| 2.9.1 | హ్యాపీ సండే కార్యక్రమం | 35 |
| 2.9.2 | పోస్టర్ రహిత పురపాలక సంఘాలు | 35 |
| 2.9.3 | ఎబిసి & ఎఆర్‌వి కార్యక్రమం | 35 |
| 2.9.4 | పందుల బెడద నివారణ | 35 |
| 3 | సాధించిన విజయాలు | 36 |
| 4 | పురస్కారాలు | 37 |
| 5 | భవిష్యత్ ప్రణాళిక | 41 |

## వ్యవహారిక పదాలు – వాటి అర్థాలు

| | |
|---|---|
| ABC & ARV | : ఆనిమల్ బర్త్ కంట్రోల్ & యాంటీ రాబీస్ టీకాలు |
| ADB | : ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ |
| AIIB | : ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ |
| AMRUT | : అటల్ మిషన్ ఫర్ రెజువెనేషన్ మరియు అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ |
| APMDP | : ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు |
| APUIAML | : ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ |
| BSMM | : బ్లాక్ స్పాట్ మానటరింగ్ & మేనేజిమెంట్ |
| CFC | : కెరీర్ ఫౌండేషన్ కోర్స్ |
| CIIP | : క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ |
| C&D | : కన్స్ట్రక్షన్ మరియు డెమోలిషన్ |
| DDNS | : డిజిటల్ డోర్ నంబరింగ్ సిస్టం |
| DMA | : డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ |
| ERP | : ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ |
| EIIP | : ఈవెంట్యుయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ |
| FRS | : ఫెషియల్ రికగ్నిషన్ సిస్టం |
| FSTP | : ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ |
| GIS | : జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం |
| GoAP | : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం |
| GoI | : భారత ప్రభుత్వం |
| GVMC | : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ |
| HUDCO | : హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ |
| HSC | : హౌస్ సర్వీస్ కనెక్షన్ |
| IHHTs | : వ్యక్తిగత మరుగుదొడ్లు |
| IVRS | : ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం |
| JNNURM | : జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ |

| | |
|---|---|
| LPCD | : లీటర్స్ పర్ క్యాపిట పర్ డే |
| MA & UD | : మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ |
| MEPMA | : అర్బన్ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కార్యక్రమం |
| MoHUA | : హౌసింగ్ అండ్ అర్బన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ |
| MLD | : రోజుకు మిలియన్ లీటర్ల |
| NGT | : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ |
| NRW | : నాన్-రెవెన్యూ వాటర్ |
| NULM | : నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ |
| OTSFA | : వన్ టైమ్ ప్రత్యేక ఆర్థిక సహాయం |
| PMAY | : ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన |
| RTMS | : రియల్ టైమ్ పర్యవేక్షణ వ్యవస్థ |
| SCC | : షెడ్యూల్డు కులముల కాంపోనెంటు |
| SDSS | : ప్రాదేశిక డెసిషన్ సపోర్ట్ సిస్టం |
| SFC | : రాష్ట్ర ఆర్థిక కమిషన్ |
| SLA | : సేవా స్థాయి ఒప్పందం |
| SLB | : సర్వీస్ స్థాయి బెంచ్ మార్కు |
| STC | : షెడ్యూల్డ్ తెగలు కాంపోనెంట్ |
| STP | : మురికినీటి శుద్ధి కర్మాగారం |
| SWM | : సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ |
| UDA | : అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ |
| ULB | : అర్బన్ స్థానిక సంస్థలు |
| WTC & WTE | : వేస్ట్ టు కంపోస్ట్ & వేస్ట్ టు ఎనర్జీ |

## 1 ఉపోద్ఘాతం

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 13 జిల్లాలతో పునర్వ్యవస్థీకరించటం జరిగింది. అవి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప. అలాగే 14 కార్పోరేషన్లు మరియు 96 మున్సిపాల్టీలు, నగర పంచాయితీలు ఏర్పడ్డాయి.

పురపరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖకు పట్టణ రంగ నిర్వహణ మరియు పట్టణాలను అభివృద్ధి చేయు బాధ్యతను అప్పగించడం జరిగింది.

**ఈ శాఖ యొక్క ముఖ్యమైన బాధ్యతలు**

- సుపరిపాలన మరియు స్థిరమైన పట్టణాభివృద్ధి కొరకు శాఖాధిపతులకు, అన్ని పురపాలక సంఘాలకు / మునిసిపల్ కార్పొరేషన్లకు / పట్టణాభివృద్ధి సంస్థలకు మార్గదర్శకత్వం చేయుచు వివిధ కార్యక్రమములను మరియు పథకములను పర్యవేక్షించుట.
- సమర్థవంతమ్మైన పౌర పరిపాలనను సాధించడానికి మరియు ప్రభుత్వ విధి విధానాలకు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా మునిసిపల్ కార్పొరేషన్లు మరియు పురపాలక సంఘాలు పని చేయు విధంగా వాటి రోజు వారి కార్యక్రమాలు రూపొందించుట.
- పట్టణ ప్రదేశాల్లో అభివృద్ధి కొరకు తమ పరిధిలోని అన్ని హెచ్ఓడిలకు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన బడ్జెట్‌ను సమకూర్చుట.
- వివిధ రకాలైన అభివృద్ధి పనులు మరియు ప్రాజెక్టులు చేపట్టేందుకు కావాల్సిన అనుమతిని కల్పించుట.
- యుడిఎలు / యుఎల్‌బిల యొక్క మాస్టర్ ప్లాన్‌లకు అనుమతి కల్పించి అవసరమైన చోట మార్పులు చేపట్టుట.
- పౌర పరిపాలన మరియు పట్టణ ప్రదేశాల అభివృద్ధి కొరకు కొత్త విధానాలు / నిబంధనలు / నియమాలు మరియు చట్టాలు రూపకల్పన మరియు అమలు చేయుట.
- పట్టణ ప్రదేశాల అబివృద్ధి కొరకు కొత్త యుడిఎలు / యుఎల్‌బిలు ఏర్పాటు చేయుట.
- హెచ్ఓడిలు చేపట్టే వివిధ పథకాల కొరకు ఆర్ధికశాఖతో సమన్వయం చేసుకొని రుణాలు మంజూరు చేయుట.
- పట్టణ ప్రదేశాల్లో వివిధ అభివృద్ధి కార్యకలాపాలు మరియు ప్రాజెక్టులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు మరియు బాహ్య సంస్థల రుణసహాయం పొందేందుకు కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకొనుట.
- పట్టణాభివృద్ధి మరియు పౌర పరిపాలన యొక్క మెరుగైన పనితీరు కొరకు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొనుట.

పుర పరిపాలన శాఖ రాష్ట్ర స్థాయిలో, రీజినల్ స్థాయిలో శాఖాధిపతుల ద్వారా పట్టణ ప్రాంతాలలో పౌరులకు కనీస అవసరములైనటువంటి మంచి నీటి సౌకర్యము, రోడ్లను ఏర్పాటు చేయుట, మురుగు నీటి కాలువలను ఏర్పాటు చేయుట, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వసతి, వీధి దీపాలను ఏర్పాటు చేయుట మొదలగునవి మరియు సేవ స్థాయి సూచీలకు అనుగుణంగా ప్రజలకు వివిధ విభాగాలకు సంబంధించి వివిధ పౌర సేవలను అందించుట, వారి ఫిర్యాదులను పరిష్కరించుట వంటి అంశాలను పర్యవేక్షించుట.

## 1.1 పట్టణ నేపథ్యం

ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే 8వ అతిపెద్ద ఉషోదయ రాష్ట్రం. ఇది 1,62,970 చదరపు కిలోమీటర్లు వ్యాపించి ఉండగా, 4,93,86,799 మంది జనాభాతో దేశంలోనే 10వ అతిపెద్ద జనాభా కలిగిన రాష్ట్రం. (2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ జనాభాలో 4.10%). రాష్ట్ర వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| రాష్ట్ర విస్తీర్ణం | 1,62,970 చ॥కి॥ |
| రాష్ట్ర జనాభా | 4,93,86,799 |
| కుటుంబాల సంఖ్య | 1,26,03,872 |
| పట్టణ జనాభా | 1,46,10,410 (29.6%) |
| పట్టణ కుటుంబాలు | 35,92,253 |
| షెడ్యూల్ కులాల జనాభా | 84,45,398 (17.1%) |
| షెడ్యూల్ తెగల జనాభా | 26,31,145 (5.3%) |
| మొత్తం యుఎల్‌బిలు | 110 |
| మున్సిపల్ కార్పోరేషన్లు | 14 |
| మున్సిపాల్టీలు | 71 |
| నగర పంచాయితీలు | 25 |

## 1.2 పట్టణాభివృద్ధి శాఖ విధులు మరియు బాధ్యతలు

పట్టణ స్థానిక సంస్థలు క్రింద పేర్కొన్న రంగాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికొరకు శ్రద్ధ వహిస్తున్నాయి.

**శాఖలు :** 1. నీటి సరఫరా – అన్ని గృహాలకు మంచినీటి సరఫరా కల్పించడం.

2. మురుగునీటి నిర్వహణ – మురుగునీటి శుద్ధీకరణ సౌకర్యం కల్పించడం.

3. వర్షపు నీటి పారుదల – వరదనీటి పారుదల కొరకు ఏర్పాట్లు చేయడం.

4. రోడ్లు – పక్కా రోడ్లు వేయడం (బిటి మరియు సిసి రోడ్లు)

5. ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు పారిశుధ్య నిర్వహణ – ఘనవ్యర్థ పదార్థాలను ప్రతి ఇంటి నుండి సేకరిండం, దాని రవాణా మొదలగునవి.

6. పట్టణ పచ్చదనం – హరిత ప్రదేశాలు, పార్కులు మరియు రోడ్ల ప్రక్కన చెట్లు నాటించడం.

7. స్మార్ట్ ఎల్ఇడి దీపాలు – వీధి దీపాల స్థానంలో ఎల్ఇడి దీపాలు ఏర్పాటు చేయడం.

8. పట్టణ గృహ నిర్మాణం – అతి తక్కువ సమయంలో షియర్‌వాల్ టెక్నాలజిని ఉపయోగించి అర్హత కలిగిన పట్టణ పేదప్రజలందరికీ పక్కా గృహాలు నిర్మించడం.

### 1.3 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో సవాళ్ళు మరియు సమస్యలు

- యుఎల్‌బిల విధినిర్వహణలో బాధ్యత జవాబుదారీతనం, సున్నితత్వం మరియు పారదర్శకత లోపించడం.
- రాష్ట్రంలోని అన్ని యుఎల్‌బిలలో పౌరసేవలు అందించడంలో సారుప్యత మరియు ప్రామాణికత లోపించడం.
- అశాస్త్రీయంగా చాలీచాలని నిధులు విడుదల చేయడం.
- సమర్ధవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ విధానములు లేకపోవడంతో అపరిశుభ్రమైన వాతావరణము ఏర్పడటం.
- హరిత ప్రదేశాల అభివృద్ధిలో నిర్లక్ష్యం చూపించడం.
- ఎస్‌సిల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పనకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం.
- మున్సిపల్ విద్యను నిర్లక్ష్యం చేయడం.
- చాలీచాలని అంతర్గత ఆదాయ వనరులు
- ఆడిట్ మరియు అకౌంటింగ్ పనులలో తీవ్ర జాప్యం జరగడం.

### 1.4 సవాళ్ళు మరియు సమస్యలు అధిగమించడానికి ప్రవేశపెట్టిన వ్యూహాలు మరియు పథకాలు

➢ జవాబుదారీ తనం పెంచేందుకు అన్ని యుఎల్‌బి శాఖలలో బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ప్రవేశపెట్టడం. పారదర్శకత మరియు త్వరిత స్పందన కొరకు పూర్తిగా డిజిటల్ ఫైల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ కలిగిన ఈ- ఆఫీస్‌ను ప్రవేశపెట్టడం. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కొరకు వివిధ శాఖలతో వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించడం.

➢ యుఎల్‌బిలలో సుపరిపాలనలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించడానికి పట్టణాభివృద్ధి శాఖ " ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ మోడల్ " ను (ఇఆర్‌పి) ప్రవేశపెట్టింది. ఇది పట్టణ పరిపాలనలో అటు సిబ్బందిలోనూ ఇటు పౌరులలోనూ విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చింది.

➢ ఆంధ్ర ప్రదేశ్ లోని అని పట్టణ స్థానిక సంస్థలలో జాతీయ స్థాయి సేవ సూచీ (ఎస్‌ఎల్‌బి)లకు అనుగుణంగా మౌలిక వసతుల రూపకల్పనలో ఉన్న కొరతను గుర్తించుటకు గాను, ప్రతి పురపాలక సంఘములోనూ, ప్రతి రంగాల్లోనూ మరియు ఇండికేటర్ వారీగా చర్యలు తీసుకొనబడినామి మరియు ప్రతిఫలంగా క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్ (సిఐఐపి ) మరియు ఈవెంట్యువల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ లను (ఇఐఐపి) తయారు చేయుట జరిగినది..

➢ 110 యుఎల్‌బిలలో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర మరియు స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను తయారు చేయుట. మౌలిక సదుపాయాలలో ఉన్న జాప్యాలను పూరించడానికి రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం, వాణిజ్య బ్యాంకులు మరియు విదేశీ నిధుల సహాయ పథకాల నుండి ఆర్థిక సహకారం తీసుకోవడం.

➢ రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయ పద్దతిలో వ్యర్థాల నిర్వహణ కొరకు మరియు డిస్పోసల్ నిమిత్తం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ను ఏర్పాటుచేయుట జరిగినది. ప్రభుత్వ విధానము క్రింద ఘన వ్యర్థ పదార్థముల నిర్వహణ కొరకు ఎస్‌డబ్ల్యుఎం రూల్సు, 2016 మరియు జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశములకు అనుగుణంగా ఏకీకృత మార్గదర్శకాలను జి.ఓ. 279, తేదీ. 31.12.2015 విడుదలచేయుట జరిగినది.

➢ రాష్ట్రంలో పచ్చదనం అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్‌ను స్థాపించబడింది. పట్టణ ప్రదేశాలలో హరిత ప్రదేశాల అభివృద్ధి కొరకు సిఐఐపి మరియు ఎస్‌సిసి ఉప ప్రణాళికలో భాగంగా నిధులు కేటాయింపు జరిగింది.

➢ సబ్ ప్లాన్ నిధుల నుండి అన్ని షెడ్యూల్డు కులముల ఏరియాలకు మౌలిక వసతుల కల్పన కొరకు ఒక క్రమ పద్ధతిలో ఇంక్రిమెంటల్ అప్రోచ్ విధానములో ప్రణాళిక చేయుట జరిగినది.

➢ పురపాలక విద్య మీద ప్రత్యేక దృష్టి పెడుతూ అనేక బహుముఖ కార్యకలాపాలను ప్రారంభించడం జరిగింది. మౌలిక సదుపాయాల కల్పన (భవనాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు, స్కూల్ ఫర్నిచర్), విద్యాపరమైన సంస్కరణలు (ఫౌండేషన్ కోర్సు, ఎస్‌పిఎఆర్‌కె కార్యక్రమం, ఉపాధ్యాయులకు శిక్షణ) మరియు స్మార్ట్ తరగతి గదులు ప్రవేశపెట్టడం.

➢ పన్ను వేయబడని మరియు తక్కువ పన్ను వేసిన ఆస్థులను రివిజన్ లేకుండా పన్నుల పరిధిలోకి తీసుకురావడం.

➢ అన్ని యుఎల్‌బిలలో అన్ని రకాల రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయడం.

## 2 గత నాలుగేళ్ళలో నమోదు చేయబడిన అభివృద్ధి (2017-15 నుండి 2018-19 వరకు)

### 2.1 మౌలిక సదుపాయాల కల్పన :

యుఎల్‌బిలు తమ నిధులను ఈ దిగువ తెలిపిన వివిధ శాఖల నిధులతో సమన్వయపరుచుకుంటూ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను చేస్తాయి.

1. అమృత్, స్మార్ట్ నగరాలు 14వ ఆర్థిక సంఘం, స్వచ్ఛ భారత గ్రాంట్ ల క్రింద భారత ప్రభుత్వం అందించిన నిధుల కేటాయింపులు:

2. ఎస్‌సిసి సబ్ ప్లాన్ క్రింద, ఎస్‌టిసి సబ్ ప్లాన్ క్రింద, రాష్ట్ర ఆర్థిక సంఘం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, నగర పంచాయతీలు మరియు గ్రేడ్-3 మున్సిపాలిటీలు మరియు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్, ఆసియా మౌలిక వసతుల పెట్టుబడి బ్యాంకు క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు.

2014 నాటికి వివిధ మౌలిక సదుపాయాల వివరాలు, గత నాలుగేళ్ళగా 110 యుఎల్‌బిలలో జరుగుతున్న మరియు ప్రతిపాదించిన కార్యక్రమాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | **రూ.కోట్లలో** |
|---|---|
| పూర్తిచేయబడిన పథకాలు | 4,707.68 |
| అమలులో ఉన్న పథకాలు | 68,083.82 |
| ప్రతిపాదిత పథకాలు | 33,181.00 |
| **మొత్తం** | **1,05,972.00** |

| క్రమ సంఖ్య | పథకం | యుఎల్‌బిలసంఖ్య | శాఖ/ వివరణ | మొత్తం రూ.కోట్లలో |
|---|---|---|---|---|
| | | | **పూర్తయిన పథకాలు** | |
| 1 | జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పూర్తయిన పథకాలు | 12 | నీటి సదుపాయం, మరుగునీటి నిర్వహణ, రోడ్లు, కాల్వలు, ఘనవ్యర్థ పదార్ధ నిర్వహణ | 1,449.09 |
| 2 | 14 ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఎస్‌సిసి మరియు ఎస్‌టిసి ఉప ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులు | 110 | పైప్‌లైన్, రోడ్లు, మురికి కాల్వలు మరియు ఘనవ్యర్థ పదార్ధాల నిర్వహణ పనులు | 1,986.55 |
| 3 | స్మార్ట్ ఎల్‌ఇడి లైట్లు | 110 | వీధి దీపాలను ఎల్‌ఇడి దీపాలుగా మార్చడం | 220.00 |
| 4 | పురపాలక సాధారణ నిధులు | 110 | మౌలిక సదుపాయాల అభివృద్ధి | 195.52 |
| 5 | ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ డెవలెప్ మెంట్ ప్రాజెక్టు (ఎపిఎండిసి) | 6 | విజయనగరం, బద్వేల్, మర్కాపురం, కాకినాడ అనంతపురం మరియు గుంటూరులో నీటి సరఫరా | 856.51 |
| | | | **ఉప మొత్తం** | **4707.68** |
| | | | **ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలు** | |
| 1 | అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌పోర్టు మిషన్ (ఎఎంఆర్‌యుటి) | 32 | ఎస్‌ఎల్‌బిలకు అనుగుణంగా నీటి సదుపాయం, మరుగునీటి నిర్వహణ, వరదనీటి నిర్వహణ, పార్కులు మరియు పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి అంశాలను మెరుగుపరచడం | 3,762.91 |
| 2 | స్మార్ట్ సిటీ మిషన్ (కేంద్రప్రభుత్వం) (జివిఎంసి, కాకినాడ, తిరుపతి, అమరావతి) | 4 | ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి స్థానిక ప్రదేశాలను అభివృద్ధి పరిచి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం | 6,420.48 |
| 3 | స్మార్ట్‌సిటీ మిషన్ (రాష్ట్రప్రభుత్వం) (శ్రీకాకుళం, ఏలూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు మరియు అనంతపురం) | 6 | ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి స్థానిక ప్రదేశాలను అభివృద్ధి పరిచి, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం | 594.00 |

| | | | |
|---|---|---|---|
| 4 వన్‌టైమ్ స్పెషల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (ఓపిఎస్‌ఎఫ్‌ఎ) | 2 | గుంటూరులో మరుగునీటి నిర్వహణ మరియు విజయవాడలో వరద నీటి పారుదలకాలువల నిర్మాణం | 1,364.86 |
| 5 హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (హెచ్‌యుడిసిఓ) | 1 | నెల్లూరులో నీటి సదుపాయం మరియు మరుగునీటి నిర్వహణ | 1,137.62 |
| 6 పట్టణ గృహనిర్మాణం | 110 | అందుబాటు ధరల్లో గృహనిర్మాణ పథకం మరియు లబ్దిదారులు కట్టుకొను గృహాలు | 38,265.88 |
| 7 పట్టణ పచ్చదనం | 110 | పట్టణ ప్రదేశాలను అందంగా, పచ్చగా తీర్చిదిద్దడం | 353.34 |
| 8 ఎస్‌సిసి ఉప ప్రణాళిక | 110 | ఎస్‌సి నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి | 2,196.66 |
| 9 ఎస్‌టిసి ఉప ప్రణాళిక | 110 | ఎస్‌టి నివాస ప్రాంతాల్లోమౌలిక సదుపాయాల అభివృద్ధి | 76.52 |
| 10 ఎస్‌ఎఫ్‌సి | 43 | పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి | 133.92 |
| 11 ఎస్‌డిఎస్ | 46 | గ్రేడ్ 3 మున్సిపాల్టీలలో మరియు నగర పంచాయితీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి | 67.00 |
| 12 ఎస్‌డబ్ల్యుఎం | 39 | పట్టణ ప్రాంతాలలో ఘన వ్యర్ధ పదార్ధ నిర్వహణ ప్రదేశాలను అభిపర్చడం | 46.04 |
| 13 14వ ఆర్థిక సంఘం మరియు ఫెర్‌పార్మెన్స్ గ్రాంట్లు | 110 | మౌలిక సదుపాయాల అభివృద్ధి | 1,032.01 |
| 14 స్వచ్ఛ అంధ్ర మిషన్ | 110 | ఐహెచ్‌హెచ్‌టి, సిటి, పిటి, ఎస్‌డబ్ల్యుఎం వాహనాలు, ఎస్‌టిపి మరమ్మత్తులు, డబ్ల్యుటిసి మరియు డబ్ల్యుటిఇ ప్రాజెక్టులు | 604.62 |
| 15 పురపాలక సాధారణ నిధులు | 110 | మౌలిక సదుపాయాల అభివృద్ధి | 490.86 |
| 16 ఎఐఐబి | 50 | నీటి సదుపాయం | 5,188.62 |
| 17 ఎడిబి | 1 | విశాఖపట్టణంలో నీటి సదుపాయం | 348.48 |
| 18 సిఐఐపి (ఫేజ్-1) (క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్లాన్) | 110 | 110 యుఎల్‌బిలలో 6 మౌలిక విభాగాలలో ఎంపిక చేసిన కొలమానాల ఆధారంగా అత్యవసర మౌలిక సదుపాయాల అంతరాలను పూరించడం | 6,000.00 |
| | | **ఉప మొత్తం** | **68,083.82** |

**ప్రతిపాదిత పథకాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 | సిఐఐపి (ఫేజ్ – 2) (అత్యవసర మౌలికసదుపాయాల పెట్టుబడి పథకం) | 110 | 110 యుఎల్‌బిలలో 6 మౌలిక విభాగాలలో ఎంపిక చేసిన కొలమానాల ఆధారంగా అత్యవసర మౌలిక సదుపాయాల అంతరాలను పూరించడం | 6,600.00 |
| 2 | ఇఐఐపి (భవిష్యత్తు మౌలిక సదుపాయాల పెట్టుబడి పథకం) | 110 | 110 యుఎల్‌బిలలో పేర్కొన్న 6 మౌలిక విభాగాలలో మౌలిక సదుపాయాల అంతరాలను ఒక దీర్ఘ కాలిక ప్రణాళిక ద్వారా పరిష్కరించడం | 17,692.00 |
| 3 | సిస్టమ్ ఇంప్రూవైజేషన్‌ప్లాన్ (ఎస్‌ఐటి) | 32 | ఎన్‌ఆర్‌డబ్ల్యుని తగ్గించడం, మరియు సమాన నీటి పంపిణీ | 2,100.00 |
| 4 | విజయవాడ మెట్రోరైలు పథకం | 1 | విజయవాడ మెట్రోరైలు పథకం | 6,789.00 |
| | | | **ఉప మొత్తం** | **33,181.00** |
| | | | **మొత్తం** | **1,05,972.50** |

విభాగాల వారీగా 2014, అమలు జరుగుతున్న మరియు ప్రతిపాదిత మౌలిక సదుపాయాల వివరాలు ఈ క్రింద పేర్కొనబడినవి.

### 2.1.1 నీటి సదుపాయం

**1 వనరుల సామర్థ్యం**

- 135 ఎల్‌పిసిడి వద్ద అవసరమైన మొత్తం సామర్ధ్యం : 2,566 ఎంఎల్‌డి
- 2.6.2014 నాటికి సామర్థ్యం : 534 ఎంఎల్‌డి
- గత నాలుగు సంవత్సరాల్లో జోడించబడిన సామర్థ్యం : 184 ఎంఎల్‌డి
- ప్రస్తుత సామర్థ్యం : 1,718 ఎంఎల్‌డి
- ప్రాజెక్టు (ఎఎంఆర్‌యుటి & ఎఐఐబి) నుండి జోడించబడిన అదనపు సామర్థ్యం : 668 ఎంఎల్‌డి
- ప్రతిపాదించి ప్రాజెక్టు (ఇఐఐటి): రూ.3681.66 కోట్లు) జోడించబడిన సామర్థ్యం : 180 ఎంఎల్‌డి

**2 మంచి నీటి సరఫరా**

- జూన్ 2, 2016 నాటికి : 66 పురపాలక సంఘాల్లో రోజువారి నీటి సరఫరా.
- ప్రస్తుత యుఎల్‌బిలు : 98లో రోజువారీ నిటి సరఫరా

**3 పంపిణీ వ్యవస్థ**

- కావాల్సిన మొత్తం నెట్‌వర్క్ : 23,102 కిలోమీటర్లు
- 2.6.2014 నాటికి నెట్‌వర్క్ : 6,442 కిలోమీటర్లు

➢ గత నాలుగు సంవత్సరాల్లో వేయబడిన నెట్‌వర్క్ : 8,858 కిలోమిటర్లు

➢ ప్రస్తుతం నెట్‌వర్క్ పొడవు : 15,300 కిలోమీటర్లు

➢ ప్రాజెక్టు ( ఎఎంఆర్‌యుటి, సిఐఐపి, ఎఐఐబి) నుండి నెట్‌వర్క్ పొడవు : 7,802 కిలోమీటర్లు

**4 గృహ సర్వీస్ కనెక్షన్లు**

➢ కావాల్సిన మొత్తం సర్వీస్ కనెక్షన్లు : 36,19,470

➢ 2.6.2014 నాటికి సర్వీస్ కనెక్షన్లు : 7,45,471

➢ గత నాలుగేళ్ళలో ఇవ్వబడిన సర్వీస్ కనెక్షన్లు : 9,16,957

➢ ప్రస్తుతం ఉన్న గృహ సర్వీస్ కనెక్షన్లు : 16,62,428

➢ ఇవ్వాల్సిఉన్న గృహ సర్వీస్ కనెక్షన్లు : 19,57,042

➢ అమలులో ఉన్న ప్రాజెక్టుల నుండి గృహ సర్వీస్ కనెక్షన్లు : 13,59,231

| ప్రాజెక్టు పేరు | మొత్తం ప్రాజెక్టు విలువ | గృహ సర్వీస్‌కనెక్షన్ల సంఖ్య |
|---|---|---|
| ఎఎంఆర్‌యుటి | 2,536.22 కోట్లు | 4,52,031 |
| హెయుడిసిఓ నెల్లూరు | 556.77 కోట్లు | 70,000 |
| ఎపిఎండిపి | 856.51 కోట్లు | 86,096 |
| ఎఐఐబి | 4820.39 కోట్లు | 3,53,426 |
| సిఐఐపి, ఫేజ్ – 1 | 484.17 కోట్లు | 3,97,678 |
| మొత్తం | 9,254.06 కోట్లు | 13,59,231 |

– అంగీకరించిన ప్రాజెక్టుల నుండి హెచ్ఎస్‌సిలు (సిఐఐపి ఫేజ్ 2: రూ.727.83 కోట్లు) : 5,57,811

**2.1.2 మురుగునీటి నిర్వహణ**

**1 హెచ్ఎస్‌సిల సామర్థ్యం**

➢ కావాల్సిన మొత్తం సామర్థ్యం : 1814.30 ఎంఎల్‌డి

➢ 2.6.2014 నాటికి సామర్థ్యం : 216.00 ఎంఎల్‌డి

➢ గత నాలుగేళ్ళలో జోడించబడిన సామర్థ్యం : 206.30 ఎంఎల్‌డి

➢ ప్రస్తుత సామర్థ్యం : 422.30 యంఎల్‌డి

➢ అమలులో ఉన్న ప్రాజెక్టుల నుండి సామర్థ్యం : 819 యంఎల్‌డి

| ప్రాజెక్టు పేరు | మొత్తం ప్రాజెక్టు విలువ | సామర్థ్యం |
| --- | --- | --- |
| అమృత్ (ఎఎంఆర్‌యుటి) | 661.49 కోట్లు | 192 |
| హడ్కో (హెయుడిసిఓ నెల్లూరు) | 183.75 కోట్లు | 105 |
| ఓటిఎస్ఎఫ్ఎ గుంటూరు | 190.50 కోట్లు | 127 |
| ఇతర పథకాలు | 257.50 కోట్లు | 147 |
| ఎఐఐబి | 110.00 కోట్లు | 25 |
| సిఐఐపి, ఫేజ్ – 1 | 315.00 కోట్లు | 223 |
| మొత్తం | 1717.99 కోట్లు | 819 యంఎల్‌డి |

అంగీకరించిన ప్రాజెక్టుల నుండి సామర్థ్యం (సిఐఐపి ఫేజ్ 2: రూ. 833.30 కోట్లు) : 573 యంఎల్‌డి

**2 మురుగునీటి పారుదల నెట్‌వర్క్**

- కావాల్సిన మొత్తం నెట్‌వర్క్ : 23,955 కిలోమీటర్లు
- 2.6.2014 నాటికి ఉన్న నెట్‌వర్క్ : 1,334 కిలోమీటర్లు
- గత నాలుగు సంవత్సరాలలో వేయబడిన నెట్‌వర్క్ : 3,055 కిలోమీటర్లు
- ప్రస్తుత నెట్‌వర్క్ పొడవు : 4,389 కిలోమీటర్లు
- అమలులో ఉన్న పథకాల నుండి నెట్‌వర్క్ : 1,662 కిలోమీటర్లు

| ప్రాజెక్టు పేరు | మొత్తం ప్రాజెక్టు విలువ | పొడవు |
| --- | --- | --- |
| అమృత్ (ఎఎంఆర్‌యుటి) | 132.24 కోట్లు | 212 |
| హడ్కో (హెయుడిసిఓ నెల్లూరు) | 397.10 కోట్లు | 385 |
| ఓటిఎస్ఎఫ్ఎ గుంటూరు | 713.32 కోట్లు | 1,065 |
| **మొత్తం** | **1,242.66 కోట్లు** | **1,662 కిలోమీటర్లు** |

- ఇఐఐపి లో ప్రతిపాదించబడినది (ప్రాజెక్టు ధర : 10,458.72 కోట్లు ) : 17,904 కిలోమీటర్లు

### 2.1.3 వరద నీటి పారుదల

**1. నెట్‌వర్క్**

- కావాల్సిన మొత్తం నెట్‌వర్క్ : 36,720 కిలోమీటర్లు
- 2.6.2014 నాటికి ఉన్న నెట్‌వర్క్ : 21,207 కిలోమీటర్లు
- గత నాలుగు సంవత్సరాలలో వేయబడిన నెట్‌వర్క్ : 2,381 కిలోమీటర్లు

- ప్రస్తుత నెట్‌వర్క్ పొడవు : 23,588 కిలోమీటర్లు
- అమలులో ఉన్న పథకాల నుండి నెట్‌వర్క్ : 3,915 కిలోమీటర్లు

| ప్రాజెక్టు పేరు | మొత్తం ప్రాజెక్టు విలువ | పొడవు |
|---|---|---|
| ఎఎంఆర్‌యుటి | 350.75 కోట్లు | 118 |
| ఓటిఎస్ఎఫ్ఎ విజయవాడ | 461.04 కోట్లు | 443 |
| సిఐఐపి, ఫేజ్ – 1 | 1356.26 కోట్లు | 3354 |
| **మొత్తం** | **2168.05 కోట్లు** | **3915 కిలోమీటర్లు** |

- అంగీకరించబడిన ప్రాజెక్టుల నుండి నెట్‌వర్క్ : 9,217 కిలోమీటర్లు

(సిఐఐపి ఫేజ్ 2: 5376కిలోమీటర్లు (2173.74 కోట్లు),– ఇఐఐపి – 3841 కిలోమీటర్లు (3542.87 కోట్లు)

### 2.1.4 రోడ్లు

**1. రోడ్ నెట్‌వర్క్**

- కావాల్సిన మొత్తం పక్కా రోడ్ నెట్‌వర్క్ : 23,965 కిలోమీటర్లు
- 2.6.2014 నాటికి ఉన్న నెట్‌వర్క్ : 15,711 కిలోమీటర్లు
- గత నాలుగు సంవత్సరాలలో వేయబడిన రోడ్ పొడవు : 2,772 కిలోమీటర్లు
- ప్రస్తుత రోడ్ల పొడవు : 18,483 కిలోమీటర్లు
- అమలులో ఉన్న పథకాల నుండి రోడ్ల పొడవు : 3,594 కిలోమీటర్లు

  (సిఐఐపి ఫేజ్ 1 : రూ.2312.22 కోట్లు )
- అంగీకరించబడిన ప్రాజెక్టుల నుండి రోడ్ల పొడవు : 1,888 కిలోమీటర్లు

  (సిఐఐపి ఫేజ్ 2 : రూ.1213.78 కోట్లు)

### 2.1.5 పారిశుధ్యం

1. నిర్మించబడిన వ్యక్తిగత మరుగుదొడ్లు : 2,36,525
2. నిర్మించ బడిన సామాజిక మరుగుదొడ్లు : 1,357 (8560 సీట్లు)
3. నిర్మించ బడిన ప్రజా మరుగుదొడ్లు : 826 (5832 సీట్లు )
4. నిర్మించ బడిన పాఠశాల మరుగుదొడ్లు : 1400 (6955 సీట్లు)

### 2.1.6 ఘన వ్యర్థ పదార్థ నిర్వహణ

1. చెత్తనుండి విద్యుత్ ఉత్పత్తి చేయు ప్రాజెక్టులు : 9 (61 మున్సిపాలిటీల నుండి సేకరణ)
2. చెత్త నుండి బయోగ్యాస్ ఉత్పత్తి చేయు ప్రాజెక్టులు : 9 (10 యుఎల్‌బిలను కలుపుతూ)
3. చెత్త నుండి కంపోస్ట్ ప్రాజెక్టులు: 38 (39 మున్సిపాలిటీల నందు)
4. సి & డి వ్యర్థ పదార్థ ప్రాజెక్టులు : 3
5. బయో క్యాంపింగ్ : 1 (కడప)
6. బయో మైనింగ్ : 3 (విజయవాడ, తిరుపతి, జివిఎంసి)
7. ఎఫ్ఎస్‌టిపిలు : 7 ప్యాకేజీలు (76 యుఎల్‌బిలను కలుపుతూ) కో ట్రీట్‌మెంట్ ప్లాంట్లు : 32 (32 యుఎల్‌బిలు)

### 2.1.7 పట్టణ పచ్చదనం

1. పరిసరాలను శుభ్రపరిచి సుందరీకరణ పనులు : 596 (300.11 కోట్లు)
2. అమృత్ పార్కులు : 125 (88.38 కోట్లు)
3. ప్రభుత్వ ఆసుపత్రులలో మొక్కలు నాటడం : 12 (3.22 కోట్లు)
4. జాతీయ రహదారులు : 67 కిలోమీటర్లు (27.48 కోట్లు)
5. సరస్సు అభివృద్ధి (తిరుపతి) : 3 (17.29 కోట్లు )
6. పిఎంఎవై (ఎహెచ్‌పి) హౌసింగ్ కాలనీల్లో చేపట్టిన పచ్చదన కార్యక్రమం : 31 యుఎల్‌బిలు (26.10 కోట్లు)
7. సిఐఐపి పార్కులు : 233 (200 కోట్లు)
8. బహిరంగ వ్యాయామ పరికరాలు ఏర్పాటు : 53 యుఎల్‌బిలలో 80 సెట్లు (5.06 కోట్లు)

### 2.1.8 పట్టణ గృహనిర్మాణం

**మంజూరు అయినవి**

1. అందుబాటు ధరల్లో గృహనిర్మాణ కార్యక్రమం : 5,29,786 (101 యుఎల్‌బిలు)
2. లబ్దిదారులు నిర్మించుకొను గృహనిర్మాణం : 4,28,444 (110 యుఎల్‌బిలు మరియు 9 యుడిఎలు)

**నూతన కార్యాచరణలు**

- సత్వర ఫలితాలు మరియు ఒకే విధమైన నాణ్యత కలిగిన ప్రపంచంలోనే ఒక అత్యుత్తమమైన నిర్మాణ టెక్నాలజీ షీర్ వాల్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం.
- ఈ టెక్నాలజీని బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీ ప్రమోటింగ్ కౌన్సిల్ (బిఎంటిపిసి) ఆమోదించినది.

- ప్రైవేటు డెవలెపర్స్‌తో పోటీగా అంతర్గత మరియు బహిర్గత మౌలికవసతులు కల్పించడం.
- సిసిటివి పర్యవేక్షణ, ఎపి ఫైబర్ నెట్ మరియు సాంఘిక మౌలిక వసతులు కల్పించడం.
- పారదర్శకత్వాన్ని పెంపొందిస్తూ ఆన్‌లైన్‌లో ప్లాట్లు కేటాయించడం.
- నిర్మాణం జరిగే సమయంలో లబ్దిదారుల అభిప్రాయాలు తీసుకోవడానికి నిర్మాణ స్థలాలకు సందర్శనలు ఏర్పాటు చేయడం.
- లబ్దిదారుల నుండి కొత్త మహిళాసంఘాలను ఏర్పరిచి వారికి మెప్మా ద్వారా సహకారం అందించి వారి నైపుణ్యాలను అభివృద్ధి పరిచి వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించడం.

**కల్పించబడిన సౌకర్యాల జాబితా**

**ఏ) పిఎంఎవై – ఎన్‌టిఆర్ నగర్‌లలో కల్పించబడిన అంతర్గత వసతులు :**

( ఇంతకు పూర్వ గృహ నిర్మాణ పథకాల్లో లేని వసతులు)

- లివింగ్ రూమ్, బెడ్ రూమ్, వంటగది, ఫ్లోరింగ్, కారిడార్ మరియు మెట్లకు విట్రిఫైడ్ టైల్స్‌ని ఏర్పాటు చేయడం.
- మురుగుదొడ్లకు జారని సిరామిక్ టైల్స్.
- మరుగుదొడ్లు మరియు వంటగదుల్లో గోడలకు గ్లేజ్ సిరామిక్ టైల్స్ ఏర్పాటు చేయడం.
- వంటగది ప్లాట్ ఫామ్‌కు పాలీష్ పట్టబడిని నల్లటి గ్రానైట్.
- స్టెయిన్‌లెస్ స్టీల్ సింక్.
- ముఖద్వారానికి ఫ్లష్‌డోర్ షెట్టర్ కలిగిన టేకు డోర్ ఫ్రేమ్.
- ఫ్లష్ డోర్ షెట్టర్ కలిగిన గెల్వనైజ్డ్ స్టీల్ పౌడర్ పూతతో తయారు చేయబడిన డోర్ ఫ్రేమ్‌లు.
- గ్రిల్ కలిగి గెల్వనైజ్డ్ స్టీల్ పౌడర్ పూత కలిగిన 2 ట్రాక్ – 2 పానల్ స్లైడింగ్ కిటికీలు
- ప్లాస్టిక్ ఎమల్షన్ కలిగిన పెయింటింగ్ (లోపలివైపు పుట్టీ ఫినీష్‌తో సహా)
- యాక్రలిక్ ఎమల్షన్ కలిగిన పెయింటింగ్ (బయటవైపు పుట్టీ ఫినీష్‌తో సహా)
- బెడ్‌రూమ్, వంటగది మరియు లివింగ్‌రూమ్‌లో ఆర్‌సిసి కబ్‌బోర్డు షెల్ఫ్‌లు
- బెడ్‌రూమ్ మరియు వంటగదిలో ఆర్‌సిసి లాఫ్టులు

**బి) బాహ్య మౌలిక సదుపాయాలు**

1. అంతర్గత రోడ్లు
2. బాహ్యనీటి సదుపాయం
3. బాహ్య విద్యుదీకరణ

4. బాహ్య మరుగునీటి సదుపాయం

5. వర్షపు నీటి కాలువలు

సి) <u>సామాజిక మౌలిక సదుపాయాలు</u>

1. వాణిజ్య స్థలం

2. కమ్యూనిటీ హాల్

3. ప్రాథమిక పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రం

4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

5. పార్కులు మరియు క్రీడా ప్రాంగణాలు

**2.1.9 ఎల్‌ఇడి వీధి దీపాలు**

1. స్మార్ట్ ఎల్‌ఇడి దీపాలు : 6.38 లక్షలు (110 యుఎల్‌బిలలో)

2. ఎల్‌ఇడిలు పరికరాలు మరియు సిసిఎంఎస్ బాక్సులు బిగించడం : 700 కోట్లు (పెట్టుబడి మరియు సాంవత్సరిక పద్ధతిలో నిర్వహణ ఖర్చులు)

**2.1.10 మెట్రోరైలు (ఎఎంఆర్‌సి)**

1. విశాఖపట్నంలో 8,300 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 42.55 కిలోమీటర్ల పొడవున్న మూడు కారిడార్లు కలిగిన మెట్రోరైలు ప్రాజెక్టు.

2. రెండు కారిడార్లు కలిగి మొదటి దశలో 26 కిలోమీటర్లుతో ప్రారంభించి తర్వాత 72 కిలోమీటర్లు కొనసాగించే విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టు.

3. విజయవాడ - కెసి కెనాల్ జంక్షన్ - కొత్త రాజధాని అమరావతి - గుంటూరు - తెనాలిని కలుపుతూ 110 కిలోమీటర్ల పొడవు కలిగిన సెమీహైస్పీడ్ సర్క్యులర్ కారిడార్. (ఆర్ఆర్‌టిఎస్)

**4. సంబంధిత అధ్యయనాలు**

- విజయవాడ, విశాఖపట్టణాల మధ్య ప్రజా రవాణా లక్ష్యంగా అభివృద్ధి.
- విజయవాడ మరియు విశాఖపట్టణం పట్టణాలకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్స్ (సిఎంపి) తయారు చేయుట.
- విజయవాడకి ఐటిటి మరియు ఎన్ఎంటి అధ్యయనాలు.
- 9 నగరాలు కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప మరియు కర్నూలుకు సిఎంపిలు తయారు చేయుట.

**విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు :**

**గత నాలుగేళ్ళలో సాధించిన విజయాలు**

➢ ఢిల్లీ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కోట్ల అంచనా వ్యయంతో కిలోమీటర్ల మేరకు వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను తయారు చేయుట జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన తర్వాత సదరు ప్రాజెక్ట్ రిపోర్ట్ ను అర్బన్ డెవలప్మెంట్ మినిస్ట్రీనకు, భారత ప్రభుత్వ ఆమోదం కొరకు తేదీ 29.06.2015 నాడు పంపుట జరిగినది.

➢ జాతీయ పట్టణాభివృద్ధి శాఖ మరియు భారత ప్రభుత్వం 22.9.2015 నాడు విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌ను చేపట్టుటకుగాను సూత్ర ప్రాయంగా అంగీకారము తెలుపుట జరిగినది.

➢ మొదట సూత్రప్రాయంగా అంగీకరించిన తదుపరి 18 నెలల తర్వాత 20.03.2017నాడు జరిగిన పిఐబి సమావేశములో భారత ప్రభుత్వముచే నూతన మెట్రో పాలసీ ఆమోదించబడిన తర్వాత ప్రతిపాదనతో రావలసిందిగా పట్టణాభివృద్ధి శాఖకు సూచించుట జరిగింది.

➢ చివరకు భారత ప్రభుత్వం డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టును తిరిగి వెనక్కు పంపిస్తూ నూతన మెట్రో పాలసీ విధానములు అనుగుణంగా తయారు చేసి తిరిగి పంపవలసినదిగా సూచనలు చేయుట జరిగినది.

➢ భారత ప్రభుత్వ అధికారులు విజయవాడకు మెట్రో రైల్ ప్రోజెక్టునకు ప్రత్యామ్నాయ మార్గములు అనగా లైట్ మెట్రో రైల్/ ఎల్ఆర్‌టి వంటి వాటిని చేపట్టవలసిందిగా మౌఖికంగా తెలియజేసినారు.

➢ ఈ విషయమై చర్చించిన తదుపరి గన్నవరం విమానయాశ్రయము మరియు జక్కంపూడి వరకు విస్తరిస్తూ లైట్ మెట్రో రైల్ మంజూరు కొరకు నిర్ణయం తీసుకొనుట జరిగినది.

➢ కెఎఫ్‌డబ్ల్యు అను జర్మనీ ఫండింగ్ ఏజెన్సీతో చర్చలు జరిపిన తర్వాత విజయవాడ నందు లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయం తీసుకొనుట జరిగినది.

➢ కెఎఫ్‌డబ్ల్యు విజయవాడ నందు లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ తయారీ కొరకు రూ.10 కోట్లను గ్రాంటుగా ఇచ్చుటయే కాక ఫ్రాన్స్‌ను లీడ్ మెంబర్‌గా, ఎస్‌వైఎస్‌టిఆర్‌ఎ ఏజెన్సీను, జిఓపిఓ జర్మన్ కంపెనీను మరియు భారత ప్రభుత్వముం నుండి రైట్స్ (ఆర్ఐటిఇఎస్) సంస్థలను అంతర్జాతీయ కన్సార్టియంగా ఎంపిక చేసినది. మెస్సర్స్ ఎస్‌వైఎస్‌టిఆర్‌ఎ సంస్థ తో డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను తయారు చేయుటకు గాను తేదీ.22.2.2018 ఒప్పందం కుదుర్చుకొనుట జరిగినది. 25.10.2018 నాడు ఫేజ్ – ఎ రిపోర్టును సమర్పించుట జరిగినది.

➢ 72 కిలోమీటర్ల పొడవున లైట్ మెట్రో రైల్ నిర్మాణము కొరకు డిటైల్డు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో ఉన్నది. మెస్సర్స్. సిస్ట్రా (ఎస్‌వైఎస్‌టిఆర్‌ఎ) కన్సల్టెంట్స్ వారి ద్వారా పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ నుండి నిడమానూరు వరకు, పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ నుండి ఏలూరు రోడ్ నందు ఉన్న పెనమలూరు వరకు, బందర్ రోడ్ వరకు, మరియు నిడమానూరు నుండి గన్నవరం విమానయాశ్రము వరకు మరియు తదుపరి పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ నుండి అమరావతి వరకు మరియు పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ నుండి జక్కంపూడి వరకు లైట్ మెట్రో రైల్ నిర్మాణము కొరకు ఈ డిటైల్డు ప్రాజెక్ట్ రిపోర్టు తయారు కబడుచున్నది.

**<u>రానున్న ఐదేళ్ళలో ప్రతిపాదిత కార్యక్రమాలు</u>**

➢ 28.2.2019 నాటికి షిస్ట్రా కన్సల్టెంట్ వారు డిపిఆర్‌ను సమర్పించాల్సి ఉంది.

➢ డిపిఆర్ అందిన వెంటనే దాన్ని ప్రభుత్వానికి ఆమోదం కొరకు సమర్పించడం జరుగుతుంది. తద్వారా జెవి మోడల్ లేదా పిపిపి మోడల్‌లో దశలవారీగా 72 కిలోమీటర్ల కారిడార్ ప్రాజెక్టును నిర్మించే విధంగా సమయానుకూల నిర్ణయం తీసుకొన బడుతుంది.

➢ జెవి మోడల్ లేదా పిపిపి మోడల్ మీద ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత 4 నుండి 5 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టుని 2019 నుండి 2023 వరకు పూర్తి చేయడం జరుగుతుంది.

**<u>విశాఖపట్నం మెట్రోరైలు ప్రాజెక్టు</u>**

**గత నాలుగు సంవత్సరాలుగా సాధించిన విజయాలు :**

- 29.11.2015న రాష్ట్రప్రభుత్వం రూ.10,111.00 కోట్ల వ్యయంతో, 42.55 కిలోమీటర్లు మేరకు డిపిఆర్‌ని ఆమోదించి ఎంఓయుడి, కేంద్రప్రభుత్వం అనుమతి కొరకు పంపడం జరిగింది.
- కొమ్మాది నుండి గాజువాక వరకు 30.8 కిలోమీటర్లు
- గురుద్వార్ నుండి పాత పోస్టాఫీసు వరకు 5.25 కిలోమీటర్లు
- తాడిచెట్లపాలెం నుండి చిన వాల్తేరు వరకు 6.5 కిలోమీటర్లు
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టును పిపిపి మోడల్‌లో అభివృద్ధి పరిచడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించమని 8.7.2016న కోరింది.
- 1.9.2017న కేంద్ర ప్రభుత్వం డిపిఆర్‌ని తిప్పి పంపుతూ దాన్ని 2017 కొత్త మెట్రోపాలసీ ఆధారంగా పునర్ సమర్పించమని కోరింది.
- బిడ్డింగ్ కార్యకలాపాలలో ఎఎంఆర్‌సి / రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు ఎం/ఎస్ యుఎంటిసి & ట్రాన్స్‌శాక్షన్ అడ్వైజరీ కన్సల్టెంట్‌గా నియమించడం జరిగింది.
- రాష్ట్ర ప్రభుత్వం వైజాగ్ మెట్రోని లైట్ మెట్రో కలిగిన నూతన పిపిపి మోడల్‌లో అభివృద్ధి పరిచేందుకు నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు ఈ ప్రాజెక్టు వ్యయం రూ.8,300 కోట్లు.
- రాష్ట్ర ప్రభుత్వం సివిల్ మూలధన ఖర్చులో (51%) వ్యయాన్ని పెట్టుబడిగా పెడుతుంది – రూ.4,200 కోట్లు
- అభివృద్ధి దారులు మూలధనేతర ఖర్చులో (49%) – రూ. 4,100 కోట్లు పెట్టుబడిగా పెడతారు. మరియు సిఓడి నుండి 30 సంవత్సరాల వరకు ఈ ప్రాజెక్టు యొక్క నిర్వహణ మరియు ఆపరేషన్ కూడా చూసుకుంటారు.
- 7.9.2017న గ్లోబల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఇఓఐ) విడుదల చేయబడింది. ఫలితంగా 5 పేరుగాంచిన కంపెనీలు ఇఓఐ / ఆర్ఎఫ్‌క్యూని సమర్పించాయి. 1.4.2018న 5 కంపెనీలను ఎన్నుకోవడం జరిగింది (షార్ట్ లిస్టింగ్).

1. ఆదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్
2. షపూర్‌జిపల్లోంజి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
3. ఎస్సెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్
4. టాటా రియాలిటీ, టిఆర్‌ఐఎల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్
5. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ రైల్ లిమిటెడ్

- ఎన్నుకొనబడిన 5 బిడ్డర్లకు డ్రాఫ్టు ఆర్ఎఫ్‌పి, రాయితీ ఒప్పందం, సాంకేతిక విషయసూచికను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తర్వాత 10.10.2018న జారీ చేయడం జరిగింది.

- రాష్ట్ర ప్రభుత్వం కూడా జీవోఎంస్ నెం 378, ఎంఎ & యుడి తేది:23.11.2018 ప్రకారం విశాఖపట్టణాన్ని యూనిక్ పిపిపి మోడల్‌లో భాగంగా అభివృద్ధి పరిచేందుకు ఆమోదం తెలిపింది.

- రాష్ట్ర ప్రభుత్వం ఎఎంఆర్‌సిని అంతర్జాతీయ / జాతీయ నిధుల సంస్థల నుండి రూ. 4,200 కోట్ల రూపాయలు తక్కువ వడ్డీ రేటుతో అప్పుతీసుకొనేందుకు అనుమతించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఉంటుంది.

- విశాఖపట్టణంలో మెట్రో కారిడార్ల చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో స్థలాల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం 250 ఎకరాల స్థలాన్ని ఎఎంఆర్‌సికు కేటాయించేందుకు అంగీకరించింది. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని అంతర్జాతీయ నిధుల ఏజెన్సీల నుండి తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తారు. ఎఎంఆర్‌సి సెజ్‌లు, మాల్స్ అభివృద్ధి, వాణిజ్య సముదాయాలు, కన్వెన్షన్ సెంటర్లు, మల్టీ లెవెల్ పార్కింగ్‌లు మరియు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కొరకు వేరువేరుగా బిడ్డింగ్‌లు పిలుస్తుంది. రెవెన్యూ షేర్లు మరియు టిఓడి రెవెన్యూలను రానున్న 20 ఏళ్ళ వరకు అంతర్జాతీయ నిధుల ఏజెన్సీల నుండి తీసుకొన్న అప్పును తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తారు.

**రానున్న ఐదేళ్ళలోని కార్యకలాపాలు**

- ఎన్నుకొనబడిన బిడ్డర్ల నుండి టెండర్ల స్వీకరణకు నిర్ణయించబడిన తేదీ 21.1.2019
- ఫిబ్రవరి 2019లో బిడ్డర్‌ని ఎంపిక చేసి మెట్రో ప్రాజెక్టు కొరకు శంకుస్థాపన చేస్తారు.
- సెప్టెంబర్ 2019 నుండి పూర్తిస్థాయిలో పని ప్రారంభమౌతుంది. డిసెంబర్ 2023 వరకు ఈ పనులు పూర్తయ్యి మెట్రో వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

**సెమీ హైస్పీడ్ సర్క్యులర్ ట్రైన్స్ :**

- హైస్పీడ్ సర్క్యులర్ ట్రైన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం విజయవాడ - తెనాలి - గుంటూరు మరియు మధ్యలో ఉండే అనేక ప్రదేశాలను రాజధాని అమరావతికి 45 నిమిషాలలోపు అనుసంధానించడం (దాదాపు 110 కిలోమీటర్లు). తద్వారా రాజధాని అమరావతి చుట్టు ప్రక్కల ప్రాంతాలన్నింటిలో కూడా సమగ్ర అభివృద్ధికి అవకాశం ఉంటుంది.
- డిపిఆర్‌ను ఎం/ఎస్ యుఎంటిసి కన్సల్టెంట్ తయారు చేస్తుంది. మే 2019 నాటికి డిపిఆర్ సిద్ధమవుతోంది. 2019-2020 నాటకి పనులు ప్రారంభించబడతాయి.
- 2019 - 2020 నుండి ఐదేళ్ళ కాలంలో కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తిచేయబడుతుంది.

**<u>ఎఎంఆర్‌సి ద్వారా చేపట్టిన మరిన్ని అధ్యయనాలు :</u>**

విజయవాడ మరియు విశాఖపట్టణం మెట్రో ప్రాజెక్టు మీద అనేక అధ్యయనాలు జరిగాయి.

**విజయవాడ :** 1. కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సిఎంపి) - పూర్తి అయినది.

2. ట్రాన్సిట్ ఓరియంటెడ్ డెవలెప్‌మెంట్ ప్లాన్ (టిఓడి) - పూర్తి అయినది.

3. ఇంటర్ మీడియట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ స్టడీ (ఐపిటి) - పూర్తి అయినది.

4. నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ - పూర్తిఅయినది.

**విశాఖపట్టణం :** 1. కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సిఎంపి) – జనవరి 2019 నాటికి పూర్తవుతుంది.

**9 పట్టణాల కొరకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్‌లు :**

1. కాకినాడ
2. రాజమండ్రి
3. ఏలూరు
4. ఒంగోలు
5. నెల్లూరు
6. చిత్తూరు
7. అనంతపురం
8. కడప
9. కర్నూలు

- ఈ తొమ్మిది పట్టణాల సిఎంపిల ఫైనల్ రిపోర్టులు పూర్తయినవి.

**2.1.11 ఎపియుఐఎఎంఎల్**

ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఎపియుఐఎఎంఎల్) ప్రాజెక్టుల సమగ్ర అభివృద్ధి ఫైనాన్సింగ్ మరియు అమలు కొరకు పనిచేయు రాష్ట్రప్రభుత్వ నోడల్ సంస్థ.

**నేపథ్యం :**

- ఎపియుఐఎఎంఎల్‌ను రాష్ట్ర ప్రభుత్వం జూలై 2016లో ఒక జాయింట్ వెంచర్‌గా స్థాపించింది. దీని ఉద్దేశ్యం రాష్ట్రంలోని వివిధ పట్టణాలు మరియు నగరాలలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూ పట్టణ మౌలిక సదుపాయాలను రాష్ట్రమంతటా వ్యాపింపజేసి ఈ పట్టణాలను స్మార్ట్ మరియు సుస్థిర నివాస ప్రాంతాలుగా పట్టణాలుగా అభివృద్ధి పర్చడం.
- ఎపియుఐఎఎంఎల్ దాని యొక్క పటిష్టమైన, సమర్ధవంతమైన బృందంతో కలిసి నిధుల సేకరణ ప్రాజెక్టు అమలు, సమగ్ర అభివృద్ధి చేయుచూ ప్రాజెక్టు కంపెనీలను బలోపేతం చేయుచూ రాష్ట్ర ప్రభుత్వం మరియు లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉండును. సమర్ధవంతమైన ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రానికి కూడా 100 శాతం విలువ ఆధారిత ఫలితాలు కలిగేటట్లు చూడడం.

**రాష్ట్రం యొక్క ఆదర్శవంతమైన ముందడుగు, విలువ ఆధారిత ప్రతిపాదన**

- ఎపియుఐఎఎంఎల్‌లయొక్క దృష్టి 100 శాతం ప్రాజెక్టు అమలు మీద ఉన్నది. ప్రాజెక్టు ప్రాదమిక దశ నుండి ప్రాజెక్టును సమర్ధవంతంగా నిర్వహించుట, డిపిఆర్‌ను తయారు చేయడం నుండి టెండర్లు వేయడం, ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ నుండి ప్రాజెక్టుని సమర్ధవంతంగా పూర్తిచేయడం వరకు అన్ని పనులను ఒకతాటి క్రిందకి తేవడం మీదే ఉన్నది. ఈ టీమ్ దృష్టి వాణిజ్య పరంగా లాభదాయకమైన, ప్రభుత్వం నుండి అతి తక్కువ నిధులు కావాల్సినవి, తక్కువ ఖర్చుతో, అనుకున్న పెట్టుబడితో సమయానికి పూర్తిచేయగలిగే విలువ ఆధారిత ప్రాజెక్టుల రూపకల్పన మీదే ఉంది.

➢ ఎపియుఐఎఎంఎల్ పురపాలక సంఘ స్థాయిలో మరియు ప్రాజెక్టు అమలు చేయు ఏజెన్సీ స్థానంలో శ్రేష్ఠమైన పనితీరుని ప్రవేశపెట్టడం, అంతర్గత పనితీరుని మెరుగుపర్చుకోవడం, అత్యుత్తమమైన విధానాలను అందుబాటులోకి తేవడం, నిధులను సద్వినియోగపర్చడం మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరిచే దిశగా పనిచేస్తుంది.

➢ ఎపియుఐఎఎంఎల్ గత రెండేళ్ళగా సమాజం మీద సమగ్రమైన సామాజిక, ఆర్థిక ప్రభావాన్ని చూపే ప్రాజెక్టులను గుర్తించే పనిలో నిర్విరామంగా పనిచేస్తుంది. 5వేల కోట్లపైగా విలువ కలిగిన ప్రాజెక్టులు ప్రస్తుతం పూర్తయ్యే దశలో ఉన్నాయి. అంతేకాకుండా కొన్ని ప్రాజెక్టులు పట్టణ మౌలికాభివృద్ధి, స్మార్ట్ పట్టణాలు, వాణిజ్య పట్టణాలు మరియు పట్టణ రవాణా సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులను పెట్టుబడిదారులు నుండి ప్రాజెక్టు వ్యయం ఆధారంగా సేకరించే పనిలో ఉన్నాయి.

➢ ఎపియుఐఎఎంఎల్ బోర్డుకి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ మరియు పురపాలక కార్యనిర్వహణ మరియు పట్టణాభివృద్ధి సెక్రటరీలతో కలిసి అధ్యక్షత వహిస్తున్నారు. అంతేకాకుండా దీనికి పటిష్టమైన స్వతంత్ర అధ్యక్షులు కూడా బలాన్ని చేకూరుస్తున్నారు.

**ముఖ్యమైన ప్రాజెక్టులు**

➢ **విశాఖపట్టణం – రీ సైక్లింగ్ నీటి ప్రాజెక్టు :** దీనిలో భాగంగా మురుగునీటిని సేకరించడం దాన్ని శుద్ధి చేయడం, గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రీసైకిల్ చేయబడిన నీటి సరఫరా పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఇందులో భాగంగా 710 కిలోమీటర్లు మేరకు ఒక సమగ్ర మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ఇది 108 ఎంఎల్‌డి మురుగు నీటిని శుభ్రపరిచి ఒక మిలియన్ జనాభాకు దాదాపు 77 ఎంఎల్‌డి రీసైకిల్డ్ నీటిని (ఆర్ఓ నాణ్యత) పరిశ్రమల అవసరాల మేరకు అందిస్తుంది. ఈ పథకం యొక్క మొదటి దశ నిర్మాణ స్థాయిలో ఉండగా రానున్న 24 నెలలలో పూర్తవుతుంది. ఈ పథకం యొక్క రెండవ దశకు రూ. 942 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో టెండర్‌ని పిలవడం జరిగింది. పట్టణంలోని పరిశ్రమలకు నీటి సరఫరా కల్పించడం, ప్రాజెక్టు ఫైనాన్స్ ఆధారంగా కావాల్సిన నిధులను సేకరించడం, ప్రాజెక్టు అమలు కొరకు సమగ్ర ప్రణాళిక, నిర్వహణ ఈ ప్రాజెక్టులోని ముఖ్యమైన అంశాలు.

**ఏలూరు స్మార్ట్ సిటీ**

➢ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 13 పట్టణాలలో ఏలూరు కూడా ఒకటి. దీని ప్రత్యేకత ఏమిటంటే మొత్తం పట్టణం యొక్క సమగ్ర మౌలిక సదుపాయాలను స్విస్ చాలెంజ్ విధానంలో షపూర్‌జి పల్లోంజి, సీమెన్స్ మరియు ఇతర అంతర్జాతీయ సభ్యులు ఓపిపిగా ఉండి అభివృద్ధి పరుస్తున్నారు. కౌంటర్ చాలెంజ్ కోసం ఇప్పటికే టెండర్లు స్వీకరించబడ్డాయి. రెండేళ్ళ సమయంలో వెయ్యికోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టును హైబ్రీడ్ యాన్యూటీ మోడల్‌లో నిర్మిస్తున్నారు.

**జెఇటి సిటీ :** జెక్కంపూడి ఎకనామిక్ టౌన్‌షిప్ (జెఇటి సిటీ) వాక్ టు వర్క్ అనే కాన్సెప్ట్ ఆధారంగా అభివృద్ధి పరచబడుతున్న మొదటి ఆర్థిక నగరం. ఇక్కడ ప్రజలు పనిచేసేందుకు పచ్చని పరిశ్రమలు, గృహాల నిర్మాణం మరియు సమగ్ర పనివాతావరణం కల్పించబడుతుంది. ఈ ప్రాజెక్టులోని మొదటి దశ 6.45 లక్షల చదరపు అడుగులలో అమలులో ఉంది ఇది 2019 నాటికి పూర్తవుతుంది.

**విశాఖ పట్టణం ఐటి నగరం :** దీన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐటిశాఖ సహాకారంతో విశాఖపట్టణం మెట్రోపాలిటన్ రీజినల్ డెవలెప్‌మెంట్ ఆథారిటీ అభివృద్ధి పరుస్తుంది. దీని ధ్యేయం వైజాగ్‌ను ఐటి హబ్‌గా తయారు చేయడమే. ఈ ప్రాజెక్టు అంతర్గతంగా మూడు మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు జరుగుతాయి. దీనిలో 1.5 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని ఐటి కోసం కేటాయిస్తారు. ఇందులో భాగంగా సర్వీసు అపార్ట్‌మెంట్లు, హెూటళ్ళు, మాళ్ళు మరియు మల్టీఫ్లెక్స్‌లను అభివృద్ధి పరుస్తారు. ఈ ప్రాజెక్టులోని 5 లక్షల చదరపు అడుగులు కలిగిన మొదటి దశకు ఇప్పటికే టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**రాష్ట్ర స్మార్ట్ నగరాలు :** స్విస్ చాలెంజ్ విధానంలో ఏలూరుతో సహ శ్రీకాకుళం, ఒంగోలు, నెల్లూరు, అనంతపురం మరియు కర్నూలును స్మార్ట్ నగరాలుగా అభివృద్ధి పరిచే కార్యక్రమానికి ఎపియుఐఎంఎల్ నాయకత్వం వహిస్తుంది. ప్రతి యొక్క నగరానికి ప్రజల భాగస్వామ్యంతో ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రాజెక్టులను గుర్తించడం జరిగింది. కొన్ని ప్రాజెక్టులకు టెండర్లు కూడా పిలిచారు. మొత్తం ప్రాజెక్టు విలువ రూ. 2,821 కోట్లు. దానిలో రూ. 245 కోట్ల విలువ కలిగిన ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

**విజయవాడ స్మార్ట్ రిలయబుల్ వాటర్ సప్లై ప్రాజెక్టు :** విజయవాడలో 100 శాతం గృహాలకు 135 ఎల్‌పిసిడి త్రాగునీటిని అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా అందించే ఉద్ధేశ్యంతో ప్రారంభించబడింది. ప్రస్తుతం నమోదు కాని నీటి సరఫరాని 40 శాతం నుండి 15 శాతం వరకు తగ్గించాలనుకుంటున్నాము. తద్వారా నగరానికి మరో 40 నుండి 50 ఎంఎల్‌డి అధనపు నీరు అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టులోని మొదటి దశ అనుకున్న దానిలో 15శాతం ప్రాంతాన్ని కవర్ చేస్తుంది (దాదాపు 16,500 కనెక్షన్లు). మొదటి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 87.43కోట్లు కాగా పూర్తి నగరానికి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 600 కోట్లతో టెండర్లు పిలుస్తున్నారు.

